# రాంగ్ స్టెప్

పోలూరి చంద్రశేఖరరావు

రాత్రి తొమ్మిది గంటల సమయం.

ఫస్ట్ షో సినిమా అప్పుడే విడిచి పెట్టారు. థియేటర్లో జనం కర్ఫ్యూ విధించిన ప్రదేశాలలో పోలీసులు గస్తీ తిరుగుతున్నట్లు పలచగా ఉన్నారు. ఏదో ఇంగ్లీషు సెక్సు పిక్చర్ నడుస్తోంది ఆ థియేటర్లో.

కృష్ణ హెడ్ క్లర్క్ ఆనందరావు ఇద్దరూ థియేటర్ ఆవరణలోకి అడుగు పెట్టారు. పి.డబ్ల్యు.డి.లో కృష్ణ ఎల్.డి.సి.గా చేస్తున్నాడు.

"ఎనిమిది వరకూ ఆఫీసులోనే ఉన్నావా కృష్ణా! ఇంజనీరు గారు కూడా ఇంటికి వెళ్ళలేదా!"

"అబ్బే! ఏ.ఇ. గారు ఏడు గంటలకే వెళ్ళిపోయారు. పెండింగ్ ఫైళ్లు ఉంటే అలాగే చూస్తుండి పోయాను. టైమ్ కూడా తెలీలేదు."

"ఆయన వెళ్లిపోగానే నువ్వూ వెళ్లి పోరాదూ! గవర్నమెంటు పని ఎక్కువ సేపు చేయకూడదు. మన కష్టాన్ని గుర్తించే నాథుడు ఎవ్వడూ లేడు..."

"అదేమీ కాదులెండి. మా ఫ్యామిలీ కూడా లేదు. ఇంట్లో ఒంటరిగా ఉండలేక అలాగే కూర్చుండిపోయాను. సెకండ్ షో చూసి ఇంటికి వెళ్దామనుకున్నాను."

"మీ ఫామిలీ పుట్టింటికి వెళ్లారా! ఏంటి విశేషం? మళ్లీ ఏమైనా ప్రొడక్షనా!?"

ఆనందరావు సహజంగా చమత్కారి. ఎదుటి వాళ్ల మనస్తత్వాన్ని బట్టి మాట్లాడ కలిగే నేర్పు ఉద్యోగం లోని ఇన్నేళ్ల అనుభవమే నేర్పింది.

"అబ్బే... అలాంటిది లేదు. మా అత్తయ్య ఆరోగ్యం బాగోలేక పోవటం వల్ల వెళ్లింది."

ఇంతలో టికెట్ల బెల్లు మ్రోగింది.

ఆనందరావు వారిస్తున్నా కృష్ణ బుకింగ్ దగ్గరకు వెళ్ళాడు. పెద్దగా రష్ లేదు. కృష్ణ జేబులోంచి పర్సు తీశాడు. అన్నీ వంద రూపాయల నోట్లే ఉన్నాయి. చిల్లర కోసం రెండు క్షణాలు వెదికాడు. అప్పుడు వీచింది సెంటు పరిమళం ఘాటుగా, మత్తులాంటి ఆ సౌరభం ఒక్కక్షణం అతడిని ఉక్కిరిబిక్కిరి చేసింది. తల వెనక్కు త్రిప్పి చూశాడు కృష్ణ. ఎవరో బట్ట తల వ్యక్తి క్రమ పద్ధతిలో పెంచుకున్న గుబురు గెడ్డం... తన పర్సులోంచి నోట్లవైపు తదేకంగా చూస్తున్నాడు.

కృష్ణ చూపులు మరల్చుకుని టికెట్ను తీసుకుని వెళ్లిపోయాడు.

సీట్లో కూర్చున్నంత వరకూ కృష్ణని ఆ ఘాటైన పరిమళం వదల్లేదు. ఆ గెడ్డం వ్యక్తి తన సమీపంలోనే ఉన్నట్లు అనుభూతి, రెండు నిముషాల వరకూ ఆ సౌరభం వదల్లేదు.

లైట్లు ఆరిపోయాయి. సినిమా మొదలైంది.

ఆనందరావు, కృష్ణ ఇద్దరూ సినిమా చూడటంలో లీనమై పోయారు. పది నిముషాలు గడిచాయి. ఇంతలో టార్చిలైటు వెలిగిస్తూ గేట్ కీపర్ సీట్ల నెంబర్లు వెతుకుతూ తన ప్రక్కనున్న యువతికి కృష్ణ ప్రక్కన ఉన్న సీటు చూపించి వెళ్లిపోయాడు. గాజుల గలగలతో పాటు హాయిగా వీచిన మల్లెపూల సౌరభానికి ఉలికి పాటుగా తల త్రిప్పాడు కృష్ణ.

మసక వెలుగులో తెల్లటి చీరలో... తలలో మల్లెలతో అజంత శిల్ప సుందరిలా గోచరించింది ఆ యువతి. తగిన ఒడ్డు, పొడవుతో నిండుగా ఉంది క్షణం సేపు ఆమె పై నుండి చూపులు మరల్చుకోలేక పోయాడు కృష్ణ. పిదప సినిమా పైకి బలవంతంగా దృష్టి మరల్చాడు.

పావుగంట గడిచింది.

కృష్ణ మనసంతా ప్రక్క సీట్లో కూర్చున్న యువతిపై లగ్నమైపోయింది. తెరపై ఏం జరుగుతోందో అతడికి అర్థం కావటం లేదు. యాంత్రికంగా దృష్టి నిలిపాడే తప్ప అతడి ఆలోచనలన్నీ ఆమె గురించే.

ఉన్నట్లుండి కృష్ణ ఎడమ చేతికి ఆమె కుడిచేయి స్పర్శ తగిలింది. చైర్ రైలింగ్ పై కృష్ణ ఎడమ చేతితో పాటు ఆమె కుడ చేయి ఉంచింది. క్షణం పాటు ఆ తాకిడికి కరెంట్ షాక్ తగిలినట్లయింది కృష్ణకు. ఆమె చర్యకు ఆశ్చర్యపోయాడు. పిదప ఆమెకు లేని మోహమాటం తనకు దేనికి?! అన్పించి అలాగే ఉండిపోయాడు. మరో నిముషం గడిచింది. అయినా ఆమె తన చేయి తీసుకో లేదు.

మరో అయిదు నిముషాల గడిచాయి.

కృష్ణ అనాలోచితంగా సినిమా చూస్తున్నాడు. ఆనందరావుకు ఇవేమి పట్టలేదు. గంభీరంగా సినిమా చూడటంలో లీనమై పోయాడు. కొద్ది సేపటికి ఆమె చేతి వ్రేళ్ళు కృష్ణ వ్రేళ్ళని స్పర్శించసాగాయి. ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు కృష్ణ. అతడికి ఏమీ అర్థం కావటం లేదు. ఆమె అలాగే వ్రేళ్లు ఆడిస్తూ ఉండిపోయింది. ఆమె మోహంలోకి చూశాడు కృష్ణ. ఊహు. ఆమెలో ఎలాంటి చలనం లేదు. నిశ్చలంగా 'సినిమా చూస్తోంది. మరికొద్ది సేపు గడిచింది.

కృష్ణ ధైర్యం చేశాడు. మెల్లగా ఆమె చేతి వ్రేళ్లని తన చేత్తో పట్టుకున్నాడు. అతడికి లోలోపల సన్నగా వణుకు పుట్టింది. అయినా అలాగే గట్టిగా పట్టుకున్నాడు. ఆమె ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. క్షణంలో ఒకసారి అతడి వైపు తల త్రిప్పి చూసి మళ్లీ వెంటనే సినిమాపై దృష్టి నిలిపింది. కృష్ణకు ఆమె ప్రవర్తన అర్థం కాలేదు. అయినా ఆమె చేతిని మాత్రం వదల్లేదు.

తెరపైన సన్నివేశం మారింది. ఏదో శృంగార దృశ్యం జరుగుతోంది. హీరో హీరోయిన్‌ని దగ్గరకు తీసుకున్నాడు. హీరోయిని మోహాన్ని రెండు చేతులతో దోసిట్లోకి తీసుకున్నాడు (క్లోజ్ షాట్). హీరో పెదవులు హీరోయిన్ నొసటిని తాకాయి. పిదప బుగ్గల మీదకు తాకాయి. అలాగే క్షణం సేపు అక్కడే నిల్చుండి పోయింది ఆ దృశ్యం.

ఇక్కడ కృష్ణ ఎడమ భుజానికి ఆమె కుడి భుజం మెత్తగా ఒత్తుగా రాసుకుంది. ఆమె చొరవకు కృష్ణ థిమ్మెర పోయాడు. అతడికి ఇలాంటి అనుభవం కలగటం ఇదే తొలిసారి. ఒక్కసారిగా అతడి నరాలన్నీ జివ్వుమన్నాయి.

తెరపైన హీరో హీరోయిన్ పెదవుల్ని గాఢంగా చుంబిస్తున్నాడు. హీరోయిన్ తన్మయత్వంతో కళ్లు మూసుకుంది. ఆ దృశ్యం మారి కొద్ది సేపు అలాగే ఉండిపోయింది. ఆ పిదప శంఖం లాంటి హీరోయిన్ మెడ మీదహీరో ముద్దు పెట్టుకున్నాడు.

ఇక్కడ కృష్ణ ధైర్యం చేసి తన కాలుని ఆ యువతి కాళ్లకి ఆనించాడు. ఆమె కూడా అతడిని ప్రోత్సహించింది. తన కాలిని వెనక్కు తీసుకోకుండా ఇంకా అతడికి దగ్గిరగా జరిపింది.. ఇప్పుడు కృష్ణ శరీరంలోని ఒక వైపు భాగం ఆ యువతి శరీరంలోని మరో వైపు భాగంతో హత్తుకుపోయింది



ఒకరునొకరు కౌగిలించుకున్నంతటి అనుభూతిలో తన్మయత్వం పొందసాగారు.

తెరమీది దృశ్యం హీరోయిన్ స్లీవ్‌లెస్ జాకెట్టు తీసేసింది. ఒంటిపైన కేవలం 'బ్రా' మాత్రమే ఉంది. హీరో తన మొహాన్ని ఆమె ఒత్తైన ఎత్తుల మధ్యన ఉంచాడు. హీరోయిన్ వక్షోజద్వయం అతడి చెంపల్ని తాకుతూ భారంగా కదులుతున్నాయి. హీరో ఆమె వక్షోజద్వయం మధ్యలోని ప్రదేశాన్ని గాఢంగా చుంబించాడు.

ఆ సన్నివేశం చూసే సరికి కృష్ణకు ఆవేశం కట్టలు త్రెంచుకుంది. ప్రక్కనున్న ఆనందారావుని కూడా మరచిపోయి ఆమె మీదకు ఒరిగి పోయి గాఢంగా చుంబించే ప్రయత్నం చేస్తుండగా బెల్లు మ్రోగింది. మండుతున్న నిప్పులపైన చల్లనీళ్లు చల్లినట్లయింది. కామావేశం నిలువెల్లా ఆవరించిన ఆ పరిస్థితిలో ఇంటర్వెల్ బెల్లు మ్రోగే సరికి కృష్ణను తల ధిమ్మెక్కి పోయింది. వెంటనే తనని తాను నిగ్రహించుకున్నాడు. అతి ప్రయత్నం మీద కోరికని అణుచుకుంటూ సీట్లో సర్దుకుని కూర్చున్నాడు.

సిదప లైట్లు వెలిగాయి.

ఆనందరావు కృష్ణని 'టీ' కి పిల్చాడు. 'వొద్దు' అన్నాడు కృష్ణ.

అనుకోకుండా దొరికన అవకాశాన్ని వదిలిపెట్ట దలచుకోలేదు కృష్ణ. తన అదృష్టం కొద్దీ ఈ థియేటర్లో 'టికెట్స్... సీట్లు నంబరింగు సిస్టం ఉంది కాబట్టి దొరికే ఆ యువతి తన ప్రక్కనే కూర్చోడానికి అవకాశం లభించింది. ఆమెతో దొరికే ఈ ఏకాంతాన్ని వదిలి పెట్టదలచుకోలేదు కృష్ణ. అందుకే ఆనందరావు పిలిచినా వెళ్ళలేదు.

ఆనందరావు బయటకు వెళ్లిపోయాడు. రెండు క్షణాలు మౌనంగా గడిచిపోయాయి.

"మీ పేరేమిటి?" కృష్ణ అడిగాడు.

"వసంత"

"మీరు చాలా అందంగా వున్నారు."

"థాంక్యూ... ఈ అందం రేటు రెండు వందల అవుతుంది. మీకు ఇష్టమేనా?"

ధిమ్మెర పోయాడు కృష్ణ. కొద్ది క్షణాలు మంచు మీద నిలబడ్డట్లుగా ఫీలయ్యాడు. అంటే ఈమె 'వేశ్యా!?' అలాగే ఆశ్చర్యంగా నిముషం పాటు నిశ్శబ్దంగా గడిపాడు.



## మరో మోడల్

'థమ్సప్' డ్రింక్ యాడ్ ఫిలింలో ఇంతకుముందు పూజాభట్ నటిస్తే ఇప్పుడు యువనటుడు సల్మన్‌ఖాన్ వేస్తున్నాడు. కిమీ కట్కర్ భర్త శంతనుశరాయ్ కెమేరామెన్‌గా వేస్తున్న ఈ యాడ్‌ఫిల్మ్‌కి అప్పుడే 'నిర్మాణం లో ఉన్న ఉత్తమ నిర్మాణం' అవార్డ్ బాంబే యాడ్‌క్లబ్ వాళ్ళు ఇచ్చారు.

పిదప ఆమె చిన్నగా దగ్గింది. "ఏమిటి... అలా అయిపోయారు. మీ ఫ్రెండ్ వచ్చేలోగా ఏ విషయం చెప్పండి. మీకు ఇష్టం లేకపోతే పోతాను..." అంది.

కృష్ణ క్షణం ఆలోచించాడు. ఇంట్లో భార్య పుట్టింటికి వెళ్లి నెల దాటింది. ఈ నెల రోజులు పడక . సుఖం లేదు. ఆఫ్ట్రాల్ రెండొందలు... అంతేగా!? ఓ.కే. ఇంత అందమైన అమ్మాయి రెండొందలకు వస్తాననటం కూడా గొప్ప విషయమే "అలాగే" అన్నాడు.

"ఏమిటీ... వెళ్లి పొమ్మంటారా?" ఆశ్చర్యంగా అడిగింది.

తడబడ్డాడు. "అబ్బే... వొద్దు... అహ్, కాదు రెండొందలు ఇస్తాను..." అన్నాడు.

చిన్నగా నవ్వింది వసంత. ధైర్యంగా ఆమె భుజం పై చేయి వేశాడు కృష్ణ. గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు బెల్ మ్రోగింది. లైట్లు ఆరిపోయాయి. స్లయిడ్స్ వేస్తున్నారు. ఆ మసక వెలుగులో కృష్ణ కాస్త ముందుకు వొంగి ఆమె బుగ్గపై గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు. ఆమె వక్షోజద్వయం అతడి ఛాతిని మెత్తగా తాకింది. ఉదుకులాం వాసన అతడికి మత్తెక్కిస్తోంది. అలాగే హత్తుకున్నట్లు ఉండి పోయాడు. అతడి ఒళ్లంతా వేడిగా మారిపోయింది. భారంగా వేడి నిట్టూర్పులు వదలసాగాడు. పిదప ఆమె సున్నితంగా వారించగా పట్టు వదిలేసి కుదురుగా కూర్చున్నాడు.

"సినిమా వదిలేయగానే మీ స్నేహితుడిని త్వరగా వదిలించుకోండి... నేను మీ కోసం నిలబడితే పోలీసుల బెడద ఎక్కువతుంది."

"అలాగే" అన్నట్లు తలూపాడు కృష్ణ. ఈలోగా ఆనందరావు వచ్చి కూర్చున్నాడు. కృష్ణకు ఆనంద రావుని వెంట బెట్టుకుని వచ్చినందులకు తన మీద తనకే చిరాకేసింది. ఈ క్షణంలో ఆనందరావే లేకుంటే ఎంత ఆనందంగా గడిచిపోయేదో!!

కొద్ది సేపటికి సినిమా వొదిలేశారు.

★ ★ ★ ★ ★

థియేటర్ బయట 'గుడ్‌నైట్' చెప్పి వెళ్ల బోయాడు కృష్ణ.

"అదేమిటోయ్... అటెక్కడికి!? మీ ఇల్లు మా ప్రక్క వీధిలోనేగా!?"

"అబ్బే... అది కాదండి. కడుపులో కాస్త వికారంగా ఉంది! డాక్టరు దగ్గరకు వెళ్దామని..."

"అరెరె... అలాగా! పదపద నేనూ వస్తాను"

పచ్చి వెలక్కాయ మ్రింగినట్లయింది కృష్ణకు. ఆయన్ని ఎలా వొదిలించుకోవాలో అర్థం కావటం లేదు.

"అబ్బే... అక్కర్లేదు లెండి. కాస్త ప్రక్కకు వెడితే అదే తగ్గి పోతోంది."

హడావిడిగా చెప్పేసి గబగబ వెళ్లి పోతున్న కృష్ణ వైపు అర్థం కానట్లు చూసి చిన్నగా భుజాలు కుదించి ఇంటి వైపు నడిచాడు ఆనందరావు.

కృష్ణ థియేటర్ మలుపు తిరిగాడు. అక్కడే ఒక ప్రక్కన తన కోసమే నిల్చుని ఉంది వసంత. వెంటనే రిక్షాని పిలచాడు. రిక్షాలో ఎక్కగానే డబ్బు అడిగింది వసంత. వెంటనే పర్సు తీసి డబ్బు ఇచ్చాడు. ఆమె డబ్బు జాగ్రత్త చేసుకుంటూ రిక్షావాడితో ఏదో చెప్పింది. రిక్షా వేగం పుంజుకుంది.

రిక్షాలో వసంత ప్రక్కన కూర్చున్నంత సేపు కృష్ణ ఆమె ఒళ్లంతా తడిమేశాడు. ఆమె చిన్నగా విసుక్కుంటూనే ప్రోత్సహించింది.

కొద్ది సేపటికి రిక్షా ఒక పెద్ద కాంపౌండ్ వాల్ ప్రక్కన ఆగింది. కృష్ణ రిక్షా దిగి వాడికి డబ్బులిచ్చి పంపేశాడు. చుట్టూ చీకటి. నిర్జన ప్రదేశం. అతడు నిలువెల్లా కోరికతో తపించి పోతున్నాడు. పరిసరాల్ని గమనించే స్థితిలో కూడా లేడు. వసంతతో పాటు ఆ నిశీధిలోకి నడిచాడు. ఇద్దరూ కాంపౌండ్ గోడ సందులోకి వెళ్లారు.

లోపల విశాలమైన మైదానం. చుట్టూ చీకటి. ఆమె కృష్ణ చేతిని చొరవగా పట్టుకుని అలాగే ముందుకు తీసుకు వెళ్లింది. కొద్ది సేపటికి ఇద్దరూ ఆగారు.

వసంత చీరె చకచక విప్పేసింది. ఆ చీకట్లో ఆమె చర్యని అలాగే గమనిస్తూండి పోయాడు.

కృష్ణని తన మీదకు లాక్కుంది. కృష్ణ కూడా షర్టు విప్పి పడేశాడు. వసంతని గాఢంగా కౌగిలించుకున్నాడు.

క్షణాలు దొర్లి పోతున్నాయి. ఇద్దరూ మెల్లగా క్రింద కూర్చున్నారు. అది మైదానం కాబట్టి సన్నగా పచ్చిక పెరిగింది. ఆ పచ్చిని మైదానంలో ఇద్దరూ ఒకరినొకరు కౌగిలించుకుని అలాగే కూర్చుండి పోయారు.

కృష్ణ ఆమె జాకెట్ హుక్సుపై చేతులు వేశాడు. ఆమె అభ్యంతరం చెప్పలేదు. జాకెట్ తీసేశాడు. ఆ మసక చీకట్లో ఆమె వక్షోజద్వయం పొందికైనా బ్రా బిగువులో స్పష్టంగా నిండుకుండల్లా కన్పించాయి. వెంటనే అతడికి సినిమాల్లో సన్నివేశం గుర్తొచ్చింది.

తన తల ఆమె ఛాతిపై ఆనించి ఆ మధ్యమున్న ఖాళీ ప్రదేశాన్ని గాఢంగా మూళించాడు. చక్కిలి గింతలు కాబోలు ఆమె చిన్నగా నవ్వింది. కృష్ణ కసిగా తన తలని ఆమె ఛాతికేసి రుద్దాడు. అతడిలో ఆవేశం పెల్లుబికింది. వెంటనే ఆమెని క్రింద పడేసి ఆమె మీదకు ఒరిగి పోయాడు. రెండు నిముషాలు అలాగే ఉండి పోయాడు ఇద్దరు.

ఆమె అతడికి ఆక్షణంలో దిగివచ్చిన అప్సరసలా కనిపించింది. కామంతో నిండిన అతడి కళ్లు కోరికతో ఆమెలోని అణువణువుని పరీక్షగా చూస్తున్నాయి.

కృష్ణ టైట్ ఫాంటు వేసుకోవడం వల్ల అతడికి ఇబ్బంది అధికం కాసాగింది. వెంటనే ఫాంటు విప్పేసి షర్టు ప్రక్కనే పడేశాడు.

కృష్ణ బనీను, అండర్‌వేర్... ఆమె లో బ్రా, లంగా మీద ఉన్నారు. అత్యంత రమణీయంగా, మనోహరంగా ఉన్నట్టి ఆ దృశ్యాన్ని ప్రక్కనున్న గోడ చాటు నుండి రెండు కళ్లు ఆసక్తిగా, స్పష్టంగా తిలకించసాగాయి.

వసంత కృష్ణని ప్రక్కన్ను గుబురుగా పెరిగిన పొద మాటున తీసుకెళ్లింది. కృష్ణ ఆత్రంగా ఆమె బ్రాని తొలగించాడు. లంగా బొందు లాగేశాడు. ఆ చీకట్లో ఆమె నగ్న శరీరం అతడికి మత్తెక్కించి పిచ్చివాడిని చేసేసింది. గ్రీకు శిల్ప సుందరిలా నిశ్చలంగా నిలబడి ఉంది వసంత. కృష్ణ ఆమె శరీరాన్ని తనివితీరా రెండు చేతులతో తడిమాడు.

ఆమెలోని ప్రతి భాగాన్ని ఆక్రమించు కున్నాడు కృష్ణ.

కొద్దిసేపు గడిచింది.

భారంగా నిట్టూర్చుతూ పొదచాటు నుండి బయటకు వచ్చాడు కృష్ణ. ఒక్కసారిగా ఒళ్లు విరుచుకున్నాడు. అతడిలో ఇప్పుడు ఎంతో రిలీఫ్‌గా వుంది.

ఫాంట్, షర్టు పడేసిన చోటుకి వెళ్లాడు. అక్కడ అతడికి అలాంటివేవీ కన్పించలేదు. గుండె గుభేలు మంది. చీకట్లో కళ్లు విశాలంగా చేసుకుని చూశాడు. ఊహూ. ఎంత వెదికినా ప్రయోజనం లేకపోయింది. అవి అగుపించలేదు. కంగారు పడి ఏం చేయాలో దిక్కుతోచక వసంతని

పిలిచాడు.

ఆమె కూడా వెదికింది. ప్రక్కనే ఒక మూలగా వసంత చీరె, జాకెట్టు కనిపించాయి. మళ్లీ ఆత్రంగా ఆ చుట్టు ప్రక్కల గాలించాడు. కనిపించలేదు: ఛళ్లున కొరడాతో కొట్టినట్లు మరో విషయం జ్ఞాపకం వచ్చింది. అలాగే నీరసంగా తల పట్టుకు కూర్చుండి పోయాడు.

"వెధవ బట్టలు పోతే పోయాయి లెండి. ఏదో రిక్షా పట్టుకుని ఇంటికి వెళ్లిపోండి..."

వసంత వైపు నిష్ఠూరంగా చూశాడు.

"బట్టలు పోయినందుకు కాదు నా బాధ! నా పర్సు కూడా పోయింది. ఇవ్వాళే తీసుకున్నాను నా నెల జీతం... రెండు వేలు."

అవాక్కయిపోయిన వసంత కాస్సేపు ఏమీ మాట్లాడ లేదు. గబగబ వెళ్లి పోవడానికి తయారవుతూ చీరె విదిలించింది. విదిలించిన చీరలో నుండి ఏదో చిన్న వస్తువు కృష్ణ చెంపని విసురుగా తాకి క్రింద పడింది. ఉలికి పాటుతో క్రింద పడిన ఆ వస్తువుని నేలపైన తడిమి చేతిలోకి తీసుకుని చూశాడు పరీక్షగా.

నాసిక పుటాలు దద్దరిల్లేటంత ఘాటైన సెంటు పరిమళం. మత్తులాంటి భరించలేని సౌరభం. ధిమ్మెర పోయాడు కృష్ణ. వెంటనే టికెట్టు కౌంటర్ దగ్గర కన్పించిన గెడ్డం, బట్టతల వ్యక్తి గుర్తొచ్చాడు. వాడు తన టికెట్టు తీసుకుంటూ ఉండగా పర్సులోని నోట్ల వైపు ఓరంగా చూడటం... ఇదంతా గుర్తొచ్చింది. వెంటనే అర్థమైపోయింది.

'హమ్మ. గెడ్డం వెధవా... ఎంతపని చేశావురా' పైకి అనేశాడు కృష్ణ.

"ఏమిటి గొణుక్కుంటున్నారు... మిమ్మల్ని చూస్తే జాలేస్తోంది..." అంది వసంత.

దిగులుగా చూశాడు కృష్ణ.

"ఇంద... ఈ పది రూపాయలు తీసుకుని రిక్షాలో వెళ్లండి... మా ఇల్లు ఇక్కడే!... నే వెళ్తున్నా!" అంటూ చేతిలో పది రూపాయలు నోటు పెట్టి చీకట్లో చకచక వెళ్లిపోయింది.

పదిహేను నిముషాలు గడిచాయి. అలాగే నిరుత్తరుడై, అచేతనంగా కూర్చుండి పోయాడు కృష్ణ.

★ ★ ★ ★ ★

ఉదయం తొమ్మిది గంటల సమయం.

కాఫీ త్రాగి పేపర్ తిరగేస్తున్న ఆనందరావు తన ఇంటి ముందు కానిస్టేబుల్ సైకిల్ దిగటంతో ఆశ్చర్యపోయాడు.

"ఆనందరావు మీరేనా!?"

"అవును"

"పి.డబ్ల్యు.డి. క్లర్క్ గోపాలకృష్ణ మీ ఆఫీస్‌లోనే పని చేస్తున్నారా!?"

# కవితాలహరి

## మనిషి

మమతే మతం అని
సమతే కులం అని
ఎదగాలి మనిషి
నడవాలి నరుడు
కులాలలతో
గోత్రాలతో
మనసును మొత్తక
మానవతను పెంచాలి
మతాలతో
మతిలేని మాదిరి
మనిషిని చంపక
మమతను పంచాలి
భేదాలు తేడాలు
విడిచి
మనమంతా
ఒకటిగా
మసలిన
భువియే
దివి కాగదా!

శ్రీరంగం గోపాలాచార్యులు

## ప్రకృతి

ప్రకృతి, తల్లి ఒడికి ప్రతిరూపం,
కవి కలానికి కవితా రూపం
చిత్రకళాకారుని కళానిదర్శనానికి
ప్రకృతే మూలం.
ప్రకృతి మానవునిలో సగమై నిండి వుంది
ఏది ఏమైన ఈ ప్రకృతి
మానవున్ని క్షణకాలం తన్మయత్వంలో
ముంచి ఈ జగానికి దూరం చేస్తుంది..

పి. విజయ

## నిరర్థకం

ఓ కవీ! నవ సమాజంలో భాసించే మహారవీ!
నీ చేతిలో కలం వుందని ఆకలం నిండా
సిరా వుందని
తెలివి నీ ఒక్కని సొత్తేనన్న భ్రాంతితో
నీ మనసుకు తోచిన రాతలు వ్రాసి
సమాజంపైకి విసిరి వేయకు!
నేటి కవితి సరస్సులో నీలాంటి రాయంచలు
కోకొల్లలు!
నీ రచనలో ఒక్కరినైనా ప్రభావితం చెయ్యగలిగితే
అప్పుడే నీ బ్రతుకు సార్థకం!
లేకుంటే నీ రచన 'నిరర్థకం'!

దేవరింటి. మధుసూదనరెడ్డి

## వీధిపోకుమా!

తూరుపులో ఎరుపుగా
చీకటిలో వెలుగుగా
సంద్రంలో నావగా
గగనంలో తారగా
సిపాయిలో ధైర్యంగా
పాపాయిలో చిరునవ్వుగా
చాచాలో శాంతిగా
వసంతంలో కోకిలవగా
నన్నంటి వుంటావుగా
నను వీడిపోవుగా!!!

పృథ్వీసాగర్



## ఎక్కడున్నావు?

వెన్నెల్లో నీవు
గగనాన నీవు
చుక్కల్లో నీవు
దిక్కుల్లో నీవు
అసలెక్కడున్నావు?
జాబిల్లో నీవు
సంపెంగలో నీవు
మల్లెల్లో నీవు
మొగలి పూలల్లో నీవు
అసలెక్కడున్నావు?
పిచేగాలుల్లో నీవు
కదిలే కెరటాల నీవు
మెరిసే సైకతాల నీవు
కురిసే చిరుజల్లుల నీవు
అసలెక్కడున్నావు?

—యస్

"అవును... ఏమిటి విషయం?"

"మీరు వెంటనే ఒక లుంగీ, షర్టు బాగ్‌లో తీసుకుని స్టేషన్‌కు రండి... మా ఎస్.ఐ. గారు పిలుస్తున్నారు."

"నేనేం నేరం చేశాను?"

కానిస్టేబుల్ నవ్వాడు. "మీరు నేరం చేశారని కాదు మీ ఫ్రెండ్ గోపాలకృష్ణ లాకప్‌లో ఉన్నాడు."

ఆశ్చర్యపోయాడు ఆనందరావు. "ఎప్పుడూ!? ఎలా జరిగింది?" అడిగాడు.

"అదంతా మాకు తెలీదు. ఒక జత బట్టలు తీసుకురండి?!"

"ఆ బట్టలు దేనికి? కాస్త వివరంగా చెప్పండి."

కానిస్టేబుల్‌కి ఏం చెప్పాలో అర్థం కాలేదు. "మీరు వెంటనే రండి సార్... మా ఎస్.ఐ గారు అర్జెంట్‌గా పిల్చుకు రమ్మన్నారు..."

కొద్దిసేపటికి ఇద్దరూ పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. కృష్ణని లాకప్‌లో ఆ అవతారంలో చూసి ఆనందరావు క్షణం సేపు అవాక్కయి పోయాడు. [illegible] జామీన్ ఇచ్చి కృష్ణకు బట్టలు అందించాడు. కృష్ణ ఆయన వైపు కృతజ్ఞతగా చూశాడు. మౌనంగా ఇద్దరూ బయటకు వచ్చి కాఫీ హోటల్‌కు వెళ్లారు.

"కృష్ణా! ఏమిటిది?.. వాట్ హాపెండ్."

"నా బాడ్ లక్ సర్! రాత్రి మీతో పాటు ఇంటికి వెళ్లి హాయిగా పడుకుని ఉంటే ఏ గొడవ జరిగి ఉండేది కాదు..."

"అసలు ఏం జరిగింది?"

జరిగిందంతా వివరంగా చెప్పాడు. ఇద్దరూ కాఫీ త్రాగారు.

"హు నీ తొందరపాటు వల్లే దెబ్బ తిన్నావు. తిన్నగా ఇంటికి రిక్షాలో వెళ్లకుండా పోలీసుల బారిన ఎలా పడ్డావు?"

అవమాన భారంతో తల దించుకున్నాడు కృష్ణ పిదప మెల్లిగా చెప్పాడు.

"అంతా నా అతి తెలివి వల్లే జరిగింది. వసంత వెళ్లి పోయాక పావుగంట సేపు అక్కడే కూర్చున్నాను. నాకేం పాలుపోలేదు. దిక్కు తోచలేదు. ఆ అవతారంతో రోడ్డు పైకి వెళ్లటానికి మనస్కరించక ఆగ్రౌండ్‌లో మరో దారిగుండా త్వరగా ఇల్లు చేరాలని నడుస్తున్నాను.

ఇంతలో గ్రౌండ్ చివర్లోని గోడ ప్రక్కనుండి ఏవో గుసగుసలు విన్పించాయి. నా కాళ్లకు సడెన్ బ్రేక్ పడింది. అవతలి వైపు నుండి మాటలు స్పష్టంగా వినబడుతున్నాయి.

"ఏమిటిది? నా కమీషన్ ఇంతేనా!?" వసంత కంఠం విన్పించింది.

"ఏం ఆశ తీరలేదా! ఆ పర్సులో అయిదు వందలే ఉన్నాయి. నీకు సినిమా టికెట్ బుక్ చేసి, ఆయన ప్రక్కనే కూర్చునేలా చేసి సరికి యాభై ఖర్చయింది. రోడ్డు పైన కాపలా ఉన్న పోలీస్ కమీషన్ యాభై పోయింది. ఇపుడు నీకు వంద ఇస్తున్నాను. పోతే నాకు మిగిలింది మూడొందలేగా? నీకంటే నేనేం ఎక్కువ లాభం పొందలేదు..." విష్టారంగా విన్పించింది మగ కంఠం.

'ఛీ! ఎందుకు అబద్ధం చెప్తావ్! బద్మాష్... ఆయన నాకు ఇచ్చిన రెండొందలు పోను ఆ పర్సులో దాదాపుగా పద్దెనిమిది వందల ఉన్నాయి. నాకు బోడి వంద రూపాయలు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నావు నీవు. మర్యాదగా ఎనిమిద వందలు ఇచ్చేస్తావా... లేదా?" వసంత దబాయిస్తోంది.

ఇదంతా వింటున్న నాకు రక్తం సలసల మరిగిపోయింది. ఆవేశాన్ని అణుచుకోలేక గోడ దాటి వచ్చి "బాస్టర్డ్" అంటూ గెడ్డం వాడి మీదకు లాఘించాను. ధిమ్మెర పోయిన వాడు తృటిలో వసంతని నా మీదకు త్రోసి పరుగు తీసుకున్నాడు.

హద్దులు మీరిన కోపం ఆ అమ్మాయి రెండు చెంపలు ఎడపెడా వాయించి వదిలి పెట్టాను. బిత్తరపోయి పరుగు తీసింది. ఈ లోగా గెడ్డం వాడు పంపించిన పోలీసు వచ్చి నన్ను అరెస్ట్ చేశాడు.

ఆనందరావుకు కృష్ణ చెప్పినదంతా విని నవ్వాలో... విమర్శించాలో అర్థం కాలేదు. "అడ్డ దారిలో సుఖాలు వెతుక్కుంటే ఇదే ఫలితం... ఆ సుఖాలు అంటే గుర్తొచ్చింది. ఆ అమ్మాయికి ఏవైనా సుఖరోగాలు.... 'ఎయిడ్స్' వ్యాధులు వగైరాలు ఉంటే కష్టం. ముందుగా డాక్టర్ దగ్గరకు వెళ్ళి పరీక్షించుకో!" అన్నాడు

కృష్ణ ఆచేతనుడై తల పట్టుకుని కూర్చుండి పోయాడు. ●

## మళ్ళీ మీనాక్షి జోరు

ఈ మధ్య చెప్పుకోదగ్గ సినిమాలు లేక చప్పచప్పగా ఉన్న మీనాక్షిశేషాద్రికి మళ్ళీ మరుకెక్కిందట. పెద్దపత్రికల ఎడిటర్లందరికీ ఫోన్లుచేసి తన ఫోటోలు మళ్ళీ ప్రముఖంగా ప్రచురించ మంటోందట. కొన్ని పత్రికల్లో మీనాక్షి ఫోటోలు ఇప్పటికే ప్రత్యక్షమయ్యాయి.






